Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 85 | Saturday 01.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 85 | శనివారం 01. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

ఇది మంచి ప్రభుత్వం కాదు..

## ముంచే ప్రభుత్వం

అంకెల గారడీ-అభూతకల్పన అంటూ విమర్శలు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నేడు రూ. 3.22 లక్షల కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టడంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్ తోనే నిరూపితమైందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్ అని విమర్శించారు."కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం-కేటాయింపులు శూన్యం... అంతా అంకెల గారడీ-అభూత కల్పన... దశ దిశ లేని పస లేని బడ్జెట్ ఇది... రాష్ట్రం గుల్ల-బడ్జెట్ అంతా డొల్ల...

మిగతా 2 లో

అసెంబ్లీ నుంచి...

## వైసీపీ డ్రాప్ అవుట్...

బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల సెటైర్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో వైసీపీ డ్రాప్ అవుట్ అయిందని, ప్రజా జీవితం నుంచి ఆ పార్టీ నేతలు డ్రాప్ అవుట్ అయ్యే రోజు ఎంతో దూరంలో లేదని మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సెటైర్ వేశారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా స్కూళ్లలో విద్యార్థుల డ్రాప్ అవుట్ గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పాలనలో విద్యార్థులు మాత్రమే కాదు రాష్ట్రంలో ఇంకా చాలా డ్రాప్ అవుట్లు జరిగాయని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. జగన్ సర్కారు నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిన పద్ధతిని, అభివృద్ధిలో తిరోగమనాన్ని సభలో

మిగతా 2 లో

పార్టీని వదిలేస్తే అందరం...

# మునుగుతాం

: కేడర్ కు చంద్రబాబు వార్నింగ్

పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు

నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని వెల్లడి

ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు

అనవసర విషయాలపై మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరిక

కొత్తవాళ్లు తన మైండ్ సెట్ గురించి తెలుసుకోవాలని సూచన

జగన్ తో జాగ్రత్త... పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

గతంలో వివేకా హత్య, కోడికత్తి డ్రామా నెపంను తమపై వేశారన్న చంద్రబాబు

అప్రమత్తంగా లేక ఆనాటి ఎన్నికల్లో నష్టపోయామని వెల్లడి

అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలు పసిగట్టలేకపోయిందని వివరణ

కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు

ఏపీ బడ్జెట్ ప్రకటించిన ఆర్థికమంత్రి పయ్యావుల

అసెంబ్లి హాల్ లో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ రూపొందించామన్న చంద్రబాబు

గ్రూపులు కడితే ఊరుకునేది లేదంటూ ఎమ్మెల్యేలకు వార్నింగ్

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ సీఎం చంద్రబాబు టీడీఎల్పీ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం... పార్టీ ఎమ్మెల్యేలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ

మిగతా 2 లో





బడ్జెట్‌లో ఏ రంగానికి...

## న్యాయం జరగలేదు

ఏపీ బడ్జెట్‌పై బొత్స హాట్ కామెంట్స్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్:**ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వైసీపీ ఎమ్మెల్సీలు ఘాటుగా స్పందించారు. బడ్జెట్‌లో ఏ రంగానికి న్యాయం జరగలేదని.. అంతా అరకొరకగానే నిధులు

మిగతా 2 లో

దేశం, రాష్ట్రం అభివృద్ధికి...

## వ్యవసాయమే ఆధారం

వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్న

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ అసెంబ్లీ లో మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని అన్నారు. వికసిత్ భారత్‌కు అనుసంధానంగా ఏపీ పురోభివృద్ధి చెందుతోందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యమని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని, 35.8 లక్షల మెట్రిక్ టన

మిగతా 2 లో



ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకానికి...

## నిధుల కేటాయింపు

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్

ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్న మంత్రి

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అనేది విప్లవాత్మకమైన నిర్ణయమని ప్రశంస

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3.22 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ బడ్జెట్‌పై తాజాగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారికి వెన్నుదన్నుగా బడ్జెట్ రూపొందిందని అన్నారు. ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు

మిగతా 2 లో



లయోలా కాలేజీపై...

## దుష్ప్రచారం : కేశినేని నాని

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో అవకతవకలు...? స్వయంప్రతిపత్తి హోదా ముసుగులో అక్రమాలు జరిగాయా? త్రిసభ్య కమిటీ నిర్ధారణ, ఉన్నత విద్యాశాఖకు నివేదిక... అంటూ ఓ దినపత్రికలో వచ్చిన వార్తపై మాజీ ఎంపీ కేశినేని నాని స్పందించారు. ఒక నిర్దేశిత లక్ష్యంతో లయోలా కాలేజీపై దుష్ప్రచారం జరుగుతున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ వివాదం విద్యాసంస్థల

మిగతా 2 లో



## ప్రతి పౌరుడు తమ హక్కులను... తెలుసుకోవాలి-తాహశిల్దార్



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: చౌడేపల్లి రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌరహక్కుల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తాహశిల్దార్ హనుమం తు అన్నారు.చౌడేపల్లి మండలం చింతామ కుల పల్లి గ్రామపంచాయతీ బయ్యాప్పల్లి లో శుక్ర వారం పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా తహ సీల్దార్ హనుమంతు మాట్లాడుతూ ఎప్పు డైనా,ఎక్కడైనా పౌరహక్కులకు భంగం కలిగినా,అవతలి వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ప్రతి పౌరుడు హక్కులను కాపాడుకోవడం కోసం కృషి చేయాలని,అలాగే ప్రతి పౌరుడు చట్టం గురించి తెలుసుకొని,తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భారతి, గ్రామ రెవిన్యూ అధికారి రెడ్డెప్ప, పోలీసు లు,సంఘసేవకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: కుప్పం పట్టణపరిధిలో వివిధ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులకు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. కార్పొ రేషన్ రుణాల ఇంటర్వ్యూలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిమ్ దాము, సోము,జాకీర్,తదితరులు పాల్గొన్నారు. రుణాలకు సంబంధించి వివిధ బ్యాంకర్ల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడం. జరుగు తుందని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తప్పనిసరిగా ఇంటర్వ్యూలో పాల్గొనాలన్నారు.

## భౌతిక శాస్త్రంలో... భారతీయ ధృవతార సి.వి.రామన్



పాల్వంచ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి, సైన్స్ అధ్యాపకులు జి.స్వరూప రాణి, ఎస్.ప్రశాంతి మాట్లాడుతూ సి వి రామన్ భౌతిక శాస్త్రంలో చేసిన సేవలను కొనియాడారు. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని, ఆసియా ఖండంలోనే తొలిసారి భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొంది, భారతీయ శాస్త్రవేత్తల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన సి వి రామన్ భారతీయుడు కావడం మనందరికి గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం కరస్పాండెంట్ జి భాస్కరరావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఎవరూ చేయని సాహసాలను విజయవంతంగా చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాన్ని రెప రెప లాడించిన ధ్రువతార సి వి రామన్ అని పేర్కొన్నారు. అనంతరం సైన్స్ అధ్యాపకులను ఘనంగా సన్మానించినారు.విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు వారి యొక్క మేధో సంపత్తిని మరియు సృజనాత్మకతను కనబరిచినవి . ఈ కార్యక్రమంలో ఝాన్సీ, గీత, మహేశ్వరి, సత్య ప్రసాద్, స్వాతి, శ్వేత, లక్ష్మి, సుల్తానా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం

ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను వారి ఆస్తులను రక్షించడంలో పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి మార్చి 1న ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు అనేక పౌర రక్షణ సంస్థల పనిని గౌరవిస్తుంది. సంఘాలను రక్షించడంలో, ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది. ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని మొదటిసారిగా 1990లో అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ (ఐసిడిఓ) జరుపుకుంది. సంఘాలను రక్షించడంలో ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది.1931లో ఫ్రెంచ్ సర్జన్-జనరల్ జార్జ్ సెయింట్-పాల్ అసోసియేషన్ ఆఫ్ జెనీవా జోన్స్‌ను స్థాపించారు. అతను మొదటి ప్రపంచ యుద్ధం యొక్క భయాందోళనలచే తీవ్రంగా ప్రభావితమయ్యాడు మరియు యుద్ధ సమయాల్లో ప్రజలు రక్షణ పొందగలిగే భద్రతా మండలాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు. ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను,సమాజాలను రక్షించడంలో చేపట్టిన పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ఇది ప్రభుత్వాలు, పౌర సమాజ సంస్థలు,వ్యక్తులు వారి సంసిద్ధత ప్రణాళికలను సమీక్షించడానికి, అంచనా వేయడానికి అభివృద్ధి కోసం ప్రాంతాలను గుర్తించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

# పార్టీని వదిలేస్తే అందరం...

సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ తో జాగ్రత్తగా ఉండాలని... జగన్ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాల నెపం మనపై వేశారని వెల్లడించారు. ఆనాడు మనం అప్రమత్తంగా లేక ఎన్నికల్లో నష్టపోయామని వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలను పసిగట్టలేకపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇటీవల తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలోనూ కుట్రకోణం ఉందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన ప్రమాదంపై సీసీ కెమెరా ఫుటేజ్ అడిగినా ఇవ్వలేదని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో, టీడీపీ నేతలు ఏమరుపాటుగా ఉండొద్దని సూచించారు.

**కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు**

బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కు రూపకల్పన చేశామని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ బడ్జెట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని తేల్చి చెప్పారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు. 2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

## లయోలా కాలేజీపై...

అభివృద్ధికి సంబంధించి కాకుండా కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్ర అన్నది తన వ్యక్తిగత అభిప్రాయం అని వివరించారు. "మనకందరికీ తెలియాల్సిన విషయం ఏమిటంటే... లయోలా కాలేజీ వంటి విద్యా సంస్థలు ఏ ఒక్క వర్గానికో చెందవు. కుల, మత, రాజకీయాలు అనే చిన్న పరిమితులను దాటి సమాజ శ్రేయస్సు కోసం, దేశ శ్రేయస్సు కోసం, ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం పనిచేస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒత్తిళ్లకు లోనవకుండా లయోలా విద్యా సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. లయోలా కాలేజీ పూర్వ విద్యార్థిగా, 10 ఏళ్ల పాటు విజయవాడ ఎంపీగా పనిచేసిన వ్యక్తిగా... లయోలా కాలేజీ విజయవాడ ప్రాంత యువత భవిష్యత్తుకు కొన్ని శతాబ్దాల పాటు సేవలు అందించగలదు అని నమ్ముతున్నాను. ఇటువంటి సంస్థను అనవసర వివాదాల్లో ఇరికించవద్దు. లయోలా కాలేజీని నడుపుతున్న జెస్యూట్ ఫాదర్స్ అనే సంస్థ నిస్వార్థంగా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా దేశ వ్యాప్తంగా 100 కు పైగా స్కూల్స్, సుమారు 25 కాలేజీలు, 4 విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తూ అనేక మంది విద్యార్థులకు విద్యా దానం చేస్తోంది. అంతర్జాతీయంగానూ పలు దేశాలలో అనేక విద్యా సంస్థలు నడుపుతోంది. కృష్ణా యూనివర్సిటీ నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ తాజాగా ఆంధ్ర లయోలా కళాశాలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన నివేదికను సమర్పించిందని వార్తలు వస్తున్నాయి. కానీ వాస్తవం ఏమిటంటే, ఆంధ్ర లయోలా కళాశాల సుదీర్ఘకాలంగా తన స్వయం ప్రతిపత్తిని సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందిస్తోంది అనేది నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. నిజానికి, లయోలా కళాశాల వద్ద ఉన్న వసతులు, సౌకర్యాలు, అకడమిక్ స్టాండర్డ్స్ కృష్ణా యూనివర్సిటీ కంటే, అలాగే చాలా ప్రైవేట్ యూనివర్సిటీల కంటే చాలా చాలా మెరుగైనవే" అని కేశినేని నాని వివరించారు.

## దేశం, రాష్ట్రం అభివృద్ధికి...

సరఫరా చేశామని అచ్చెన్నాయుడు తెలిపారు.

**రైతులకు ప్రభుత్వం శుభవార్త... :** అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు వ్యవసాయినికి 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం తీసుకువచ్చామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని, అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలని.. ఎరువుల నిర్వహణకు రూ.40 కోట్లు కేటియించినట్లు చెప్పారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహానికి రూ.61 కోట్లు, వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు కేటాయించామని, 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు కేటాయించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.



## జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా...

# కుప్పం పబ్లిక్ స్కూల్ లో వైభవంగా వైజ్ఞానిక ప్రదర్శన





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రదర్శ నలు వర్కింగ్ మోడల్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. గాలిలో బొగ్గు పులుసు వాయు శాతం తగ్గించడం, ఆహారంలో అడల్టరెంట్ల కోసం పరీక్ష, స్మార్ట్ హాజరు, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, వర్చువల్ రియాలిటీ, ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్, నీటి మట్టం సూచిక, అరటిపండు నుండి డిఎన్ఎ వెలికితీత, టెస్లా కెనిసిస్, తల్లిదండ్రులు ఇటువంటి కార్యక్రమాలలో తమ పిల్లలు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచినందులకు సంతోషంగా ఉందని, పిల్లలను ప్రోత్సహిస్తున్న పాఠశాలయాజ మాన్యానికి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ శాంతా నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఇతర సైన్స్ ఉపాధ్యాయులు విచ్చేసి తమ అభినందనలు తెలిపారు.

# విశిష్ట గుర్తింపు కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

## తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీలో విశిష్ట గుర్తింపు కార్డుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి రైతు విశిష్ట గుర్తింపు కార్డుల కోసం నమోదు చేసుకో వాలని, తద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టే రైతు సంక్షేమ పథకాలు నేరుగా రైతులకు చేరుతాయన్నారు. విశిష్ట గుర్తింపు కార్డులతో రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయ ని తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి పేర్కొన్నారు.



# బడ్జెట్‌లో ఏ రంగానికి...

కేటాయించారని విమర్శించారు. సూపర్ సిక్స్‌కు కేటాయింపులు లేవన్నారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందంటూ ఎమ్మెల్సీలు దుయ్యబట్టారు. రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం .. ముఖ్యమంత్రిని ఆయన కుమారుడిని పొగుడుకోవడమే కనిపించిందన్నారు. ఈ తరహా సాంప్రదాయం కొనసాగించడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై అరకొరగా కేటాయింపులు చేశారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలను వంచించిందని, మోసం చేసిందన్నారు. 18-50 ఏళ్ల మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారని .. బడ్జెట్‌లో ఆ మాటే లేదన్నారు. బడ్జెట్‌తో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. 81 లక్షల మంది విద్యార్థులు ఉండగా... రూ.12 వేల కోట్లు కావాల్సి వస్తే కేవలం రూ.9400 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అలాగే 52 లక్షల మంది రైతులకు రైతుభరోసా రూ.20 వేలు ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లు కావాల్సి ఉండగా అరకొరగా కేటాయించారన్నారు. ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అన్నారని.. కానీ ఆ ఊసే లేదని అన్నారు. గత ప్రభుత్వంలో 3 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి పెడితే... ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లే పెట్టారన్నారు. జబ్బలు చరచుకోవడం కాదని... ఆచరణలో చూపిస్తామన్నారని...చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు న్యాయం జరిగే బడ్జెట్ కాదన్నారు. సామాన్య ప్రజలకు , నిరుద్యోగులకు న్యాయం జరగదన్నారు. బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని బొత్స సత్యనారాయణ విమర్శించారు.

## ఇది మంచి ప్రభుత్వం కాదు..

ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు... సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు" అంటూ షర్మిల ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ లో విజన్ లేదు, విజ్ డమ్ లేదు... అంతా ఇంద్రజాలమే... మిషన్ లేదు మీనింగ్ లేదు... కేవలం మహేంద్రజాలమే అంటూ విమర్శించారు. "అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు కేటాయిస్తే ఏ మూలకు వస్తుంది? రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి రూ.11 వేల కోట్ల నిధులు కావాల్సి ఉంటే... కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులు ఎదురుచూసేలా చేయడం అన్యాయం కాదా? గిట్టుబాటు ధర కోసం రైతులు అల్లాడుతుంటే ధరల స్థిరీకరణ కోసం రూ.300 కోట్లు ముష్టి వేయడం ద్రోహమే అవుతుంది. తల్లికి వందనం పథకంలోనూ కోత పెట్టారు. రాష్ట్రంలోని 84 లక్షల మంది విద్యార్థులకు రూ.12,600 కోట్లు కావాల్సి ఉంటే... బడ్జెట్ లో రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని బట్టి లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను భారీగా తగ్గించినట్టే కదా! దీపం-2 పథకానికి ఏడాదికి రూ.4,500 కోట్లు అవసరమైతే బడ్జెట్ లో రూ.2.601 కోట్లు కేటాయించారు. లబ్ధిదారుల సంఖ్య 1.5 కోట్లు అయితే, సగం నిధులే కేటాయించి ఎంతమేర లబ్ధిదారుల సంఖ్యకు కోత పెట్టదలచుకున్నారు? ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ప్రవేశపెట్టారు కానీ, రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి మనసు రాలేదు. మహిళలకు మహాశక్తి పథకం కింద నెలకు రూ.1500 ఇస్తామన్నారు... ఇప్పుడా పథకాన్ని మాయం చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి డ్వాక్రా మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు, జాబ్ కాలెండర్ ఊసే లేదు. బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. రాష్ట్ర రాజధానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని భావించడం మీ అవివేకానికి నిదర్శనం. ప్రజలను మోసం చేసి... ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసిపూసి మారేడు కాయ చేశారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు.

# అసెంబ్లీ నుంచి...

వివరించారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే క్రమంలో కూటమి సర్కారు చేపట్టిన కార్యక్రమాలను సభ్యులకు తెలిపారు.

**అనేక రంగాల్లో డ్రాప్ అవుట్స్.. :**

ఏపీ నుంచి పరిశ్రమలు డ్రాప్ అవుట్, రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుట్, పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్, ఎన్నికల్లో ఓటమితో సభలో నుంచి వైసీపీ నేతలు డ్రాప్ అవుట్ అయ్యారని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. బడ్జెట్ ప్రసంగం చదువుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పేర్లను పయ్యావుల ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో పలు సందర్భాలలో వారు చేసిన వ్యాఖ్యలను, చేస్తున్న పనులను ఈ సందర్భంగా సభకు తెలియజేశారు.

**చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది.. :**



గత ప్రభుత్వం భారీ మొత్తంలో అప్పులతో పాటు పెద్ద మొత్తంలో చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందంటూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యంగ్యం ప్రదర్శించారు. చెత్త పన్నుకు సంబంధించి గతంలో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. చెత్తపై పన్ను వేసి ప్రజలపై భారం పెంచిన గత ప్రభుత్వం.. 83 లక్షల టన్నుల చెత్తను తొలగించకుండానే వెళ్లిపోయిందని మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు.

## ఇచ్చిన మాట ప్రకారం....

నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతోందని ప్రశంసించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయమని కొనియాడారు. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్ లో నిధులు (రూ.9,407 కోట్లు) కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఈసారి బడ్జెట్ లో పాఠశాల విద్యకు రూ. 31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ. 2,506 కోట్లు వెరసి రూ. 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ. 2,076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో తమ చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న తన సంకల్పానికి బడ్జెట్ లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. దీంతో ఏపీ యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుండి

# స్వామి అమ్మవార్లకు కళ్యాణం పట్టు వస్త్రాలు సమర్పణ

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లో భాగంగా శుక్రవారం రాత్రి జరగనున్న ఆది దంపతుల కల్యాణానికి టిటిడి దేవ స్థానం తరపున టీటీడీ కార్యనిర్వహణా ధికారి జే.శ్యామలరావు దంపతుల సమే తంగా శ్రీకాళహస్తీశ్వరుణికి పట్టువస్త్రాలు సమర్పించారు. టీటీడీ ఈవో జే.శ్యామల రావు ,అధికారులు వేదపండితులు మేళ తాళాల మంగళ వాయిద్యాల మధ్య శ్రీకాళహస్తి ఆలయంలోని అలంకార మండపంలో పట్టువస్త్రాలను ఆలయ దేవస్థాన కార్యనిర్వహణాధికారి బాపి రెడ్డి అందజేశారు.పట్టు వస్త్రాలను ఈవో బాపి రెడ్డి వేదపండితులకు అందజేశారు. వేద పండితులు ఈ పట్టువస్త్రాలను స్వామి అమ్మవార్లకు అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వ హణాధికారి జే.శ్యామలరావుకు శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేసారు. దర్శనానంతరం శ్రీకాళహస్తి ఆలయ అధికారులు టీటీడీ ఈవోకు మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద, వేద పండితులచే ఆశీ ర్వాదం ఇప్పించి, స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. టీటీడీ ఈవో జే.శ్యామలరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీకాళహస్తిలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి పట్టు వస్త్రాలను అంద జేయడం. ఆనవాయితీగా వస్తుందని తను శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అంద జేయడం తమ పూర్వజన్మ సుకృతమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలే ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, లోకేష్ హరి యాదవ్,సుదర్శన్ దుర్గా ప్రసాద్,బాలాజీ,వినయ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని నిర్మూలిద్దాం అనే.....

## అంశంపై అవగాహన సదస్సు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్, హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవారి కళ్యాణోత్సవం రోజున శ్రీకాళ హస్తి దేవస్థానం లోని నాలుగో గేటు వద్ద భక్తులకు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. న్యాయవాదులు మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేది శతాబ్దాలుగా వివిధ సాంస్కృతిలో,



ప్రాంతాల కొనసాగుతున్న ఓ లోతైన సామాజిక సమస్య పిల్లల శారీరక,మానసిక,సామాజిక శ్రేయస్సు లపై బాల వివాహం యొక్క హానికరమైన ప్రభా వాలు గుర్తించి అనేక దేశాలు,ఈ అభ్యాసా న్ని ఎదురుకోవడానికి, యువకులు హక్కు లను రక్షించడానికి చట్టాన్ని రూపొందిం చారు. బాల్య వివాహాల నిషేధ చట్టం పి. సి.ఎం.ఏ 2006 ప్రకారం బాల్య వివాహాలు చేసుకున్న, దాని ప్రోత్సహించిన చట్టరీత్యా శిక్ష అర్హులవుతారని తెలిపారు.ఈ కార్య క్రమంలో సీనియర్ న్యాయవాది రాజేశ్వర రావు, న్యాయవాదులు శ్రీరామ్, ప్రజ్ఞ శ్రీ,రజనికుమారి,సునీత, పారా లీగల్ వాలంటరీ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న....

## తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జానా రెడ్డి



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జానా రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి స్వాగతం పలికారు . అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు.

# వేస్టేజ్ ట్రాన్స్పోర్ట్ కంటైనర్ ని పట్టుకున్న అటవీశాఖ అధికారులు




వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: వరదయ్యపాలెం మండలంలోని కదూరు రిజర్ ఫారెస్ట్ ఏరియాలో వేస్టేజ్ డంపింగ్ యార్డ్ నుండి పరిశ్రమకు ఉపయోగం లేని వేస్టేజ్ ను అన్లోడ్ చేస్తుండగా పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు..వివిధ పరిశ్రమల వద్ద సేకరించిన వేస్టేజ్ ను తరలించడానికి కాంట్రాక్ట్ తీసుకున్న ఓ కాంట్రాక్ట్ కు చెందిన వేస్టేజ్ గోడౌన్ లో నుంచి పర్యావరణానికి హాని కలగకుండా వేస్టేజ్ బర్నింగ్ సెంటర్లకు తరలించాల్సింది పోయి.డబ్బు ఆదా చేసే దురాలోచనతో ప్రక్కనేఉన్న అటవీ ప్రాంతం పై దేగ కన్ను వేసిన ఇలాంటి కాంట్రాక్టర్లను ప్రోత్సహించడం ఆయాపరిశ్రమలు బాధ్య తతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గతంలో కూడా ఈ అటవీ ప్రాంతంలో ఇదేవిధంగా చెత్తనుతీసుకుని వచ్చి వేస్తుం టే అప్పటి అటవీశాఖ అధికారి కఠిన చర్యలు తీసుకోవడంతో దాని తరువాత రావడానికి కూడా భయపడ్డారు.కాలుష్యం కొరల నుండి అటవీ ప్రాంతాన్ని కాపాడా లంటే అటవీశాఖ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమయానికి బీట్ ఆఫీసర్ గమనించి వారిని అదుపులో తీసుకున్నా డు, కాబట్టి ఈ బాగోతం బయటపడింది. లేకుంటే అన్లోడ్ చేసిన తర్వాత అలాగే వదిలేసేవారా..? లేకుంటే నిప్పు పెట్టి వెళ్లే వారా....?ఆయా పరిశ్రమల వద్ద అనధికా రిక వేస్టేజ్ గోడౌన్లపై అధికారులు దాడులు నిర్వహించి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు...

# టైలర్స్ కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

## టైలర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంభాకం, చిన్ని రాజు డిమాండ్.



వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: వరదయ్యపాలెం మండల కేంద్రంలో అంత ర్జాతీయ టైలర్స్ డే ను నిర్వహించారు. వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వరదయ్యపాలెం సంక్షేమ సంఘం వ్యవ స్థాపక అధ్యక్షులు చిన్ని రాజ్ మాట్లాడు తూ టైలర్ వృత్తిని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి టైలర్స్ కు సహాయ సహకారాలు అందించాలని చిన్ని రాజ డిమాండ్ చేశారు. ప్రపంచ మానవాళి కి నాగరికతకు మనుషులు బట్టలు వేసుకో వడం అనేది ఒక భాగమని పెళ్లిళ్లకు పండు గలకు పుట్టినరోజులకు శుభకార్యాలకు దుస్తులను తయారు చేసే టైలర్స్ కి కనీస అవసరాలు కూడా తీరకుండా తమ పిల్ల లకు సరైన చదువులు లేక వారి కుటుంబ సభ్యులకు సరైన వైద్య సదుపాయాలు లేక సమాజంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని మారుతున్న ప్రపంచంలో పెద్ద పెద్ద మాల్స్ రెడీమేడ్స్ రావడంతో చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న టైలర్స్ కు రోజురోజుకు వృత్తి సంక్షోభంలోకి కూరు కుపోతుందని దీన్ని ప్రభుత్వం గుర్తించి టైలర్స్ ని ఆదుకోవాలని ఆయన కోరారు ఇవాళ ప్రభుత్వం ప్రకటిస్తున్నటు వంటి సబ్సిడీ రుణాలను కులంతో సంబంధం లేకుండా వృత్తిపరంగా కేటాయించాలని టైలర్స్ కు నివాస స్థలం ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలని ఈ సందర్భంగా టైలర్స్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వరదయ్యపాలెం టైలర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఇండియన్ బీచ్ ట్రీ పాఠశాల నందు...

## ఘనంగా సైన్స్ దినోత్సవం




పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: అన్నమయ్య జిల్లా పీలేరు జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని, భారత దేశంలో చదువుకొని తల మానికమైన పరిశోధనలు జరిపి విజ్ఞాన రంగంలో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి, భౌతిక శాస్త్ర పరిశోధనలు మలుపు తిప్పిన సివి రామన్ చరిత్ర గురిం చి ఇండియన్ బీచ్ ట్రీ పాఠశాల నందు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.సైంటిఫిక్ డెవలప్మెంట్ మాన వుల జీవితాలను కొత్త పుంతలు తొక్కింద ని రోబోలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు మొదలైన వాటిని సైన్స్ సహకారంతోనే రూపొందించారని ప్రపంచ శాస్త్రీయ అభి వృద్ధి లో దోహదపడుతుందని గొప్ప శాస్త్ర వేత్తలను మన దేశం ప్రపంచానికి అందిం చిందని వారన్నారు.భౌతిక శాస్త్రంలో రామన్ అపార సేవలను గుర్తింపుగా గౌర వార్థం గ్రామం ఎఫెక్ట్ కనుగొన్న రోజులు నేషనల్ సైన్స్ డే గా ప్రభుత్వం 1987లో ప్రకటించిందని అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా నేషనల్ సైన్స్ దినోత్స వాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కు పలు రకాల ప్రాజెక్టులు నమూనా తయారు చేసుకుని ఆ ప్రాజెక్టుకు సంబం ధించిన విషయ పరిజ్ఞానాన్ని చార్ట్ రూపం లో వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హార్టికల్చర్ అధికారి సుకు మార్ రెడ్డి, సీ ఎన్ ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ లావణ్య, ఇండి యన్ బీచ్ పాఠశాల కరస్పాండెంట్ జి సుదర్శన్ నాయుడు,ఏ భార్గవి ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టలు ఉతకడానికి వెళ్లిన ....

## మహిళ చెరువులో మునిగి మృతి

గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి28: గంగవరం మండలం పొన్నమాకుల పల్లి గ్రామం ఆసుపత్రి వర్గాలు గురువారం తెలిపిన సమాచారం మేరకు.పొన్నమాకుల పల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప భార్య శకుంతలమ్మ బట్టలు ఉతకడానికి వెళ్లి చెరువులో మునిగిపోయింది గమనించిన స్థానికులు శకుంతలమ్మన బయటకు తీసి ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందిం దని తెలిపారు. కాగా కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేసి పూర్తి వివరాలు తెలుపు తామన్నారు. సిఐ ప్రసాద్.



# మౌలిక వసతులపై దృష్టి సారించండి

# : తాసిల్దార్ భీమేశ్వరరావు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: అన్నమయ్య జిల్లా పీలేరు పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పీలేరు మండలం,మేళ్లచెరువు గ్రామం ఎస్సీ కాలనీ నందు.తహసిల్దార్ భీమేశ్వరరావు,ఎస్సై బాలకృష్ణ లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి గ్రామంలో ఉన్న అసమానతలను, వివక్ష తను తొలగించాలన్న ఉద్దేశంతో నేడు ఈ ప్రాంతంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని కావున చట్టంముందు అందరూ సమానమేనని ఎస్సీ,ఎస్టీ ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.అనంతరం జిల్లా విజిలెన్స్ %ఁ% మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుం ట శ్రీనివాసులు, బోదేషావలిలు మాట్లాడు తూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతి నెల చివరి వారంలో పౌరహా క్కుల దినోత్సవాన్ని జరపాలని కమిషన్ చెబుతుందని కావున సంబంధిత మండల స్థాయి అధికారులు అట్రాసిటీ నివారణ కొరకు కృషి చేసి, కాలనీలో ప్రజలు చెప్పే సమస్యలను కాలయాపన చేయకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేప ట్టి, కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించా లని అధికారులను కోరారు.మండల స్థాయి అధికారుల పరిధిలో పరిష్కారం కానీ సమ స్యలను,జిల్లాస్థాయి సమావేశంలో చర్చిం చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వీరు తెలిపారు అనంతరం మండల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్%ఁ% మానిటరింగ్ కమిటీ సభ్య లు గండికోట వెంకటేష్,జెట్టి మల్లికార్జున, నడిమికండ్రిక సుధాకర్ లు మాట్లాడుతూ కాలనీలో చాలా ఇండ్లు చిన్నపాటి వర్షం కురిసిన తడుస్తున్నాయని కావున సంబం ధిత అధికారులు వాటి స్థానంలో పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ కాలనీలో 50 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారికి స్మశాన వాటి క కు స్థలం కేటాయించాలని, కాలనీలో వాటర్ ట్యాంకు కు మరమ్మతులు చేపించి రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అదేవిధంగా కాలనీకి కమ్యూని టీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాల ని అధికారులను కోరారు. అనంతరం కాల నీవాసులు పలు సమస్యల పైన అధికా రులకు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. సమావేశం ముగిసిన తర్వాత అధికార బృందం తో కలిసి కమిటీ సభ్య లు వర్షం కారణంగా కారుతున్న ఇండ్లను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, హౌసింగ్ ఇంచార్జ్ డీఈ రమణ, ఏపీవో అశోక్, పలు సంఘా ల నాయకులు నగిరిమడుగు సుభాష్, గట్టప్ప,చరణ్ కుమార్, మహేష్, మల్లేశ్వర, పలు ప్రభుత్వ శాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు .....

## పరీక్షా సామాగ్రి అందజేసిన

## డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ .



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: వి.కోట మండలం,కరిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాబోవు పబ్లిక్ పరీక్షలకు అవసర మగు పరీక్షా సామాగ్రిని శు క్రవారం రోజున వి.కోటకు చెందిన యం. డి.హెచ్ ఎడ్యుకేషనల్ %ఁ% చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ చేతుల మీదగా అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి పవన్ మాట్లాడుతూ ఉన్నటు వంటి తక్కువ సమయాన్ని విద్యార్థులం దురు సరైన మార్గంలో సద్వినియోగం చేసుకుంటూ రాబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత తీసుకొచ్చేందుకు సంసిద్ధంగా ఉండాలని తెలియజేశారు. పాఠశాలలో చదువుకుంటున్న దాదాపు 21 మంది పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఇబ్బంది పడకూడదని ఆలోచించి వారికి అవసరమకు విద్యాసామాగ్రిని అందజేసినట్లు తెలియజేశారు.తదుపరి కార్యక్రమంలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ప్రద ర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాథం,పాఠశాల ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు,సంస్థ సభ్యులు పురుషోత్తం, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ....

## విజయవంతం చేయండి..

### జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.ఆర్ రాజన్




ఎస్ ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి28: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి.ఆర్.రాజన్ అన్నారు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్నారు ముఖ్యమంత్రి పాల్గొనే సభా స్థలాన్ని, హెలిపాడ్ స్థలాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి ఆర్ రాజన్ పరిశీలించారు అలాగే సీఎం సభ స్థల ఏర్పాట్లపై కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో జిల్లా అధ్యక్షుడు రాజన్ చర్చించారు అలాగే జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాజీ చుడా చైర్మన్ కటారి హేమలత,ఎమ్మెల్సీ దొరబాబు, ప్రకాష్ నాయుడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు రాష్ట్ర వన్నికుల నాయకులు విజయ్ కుమార్ సాఫ్ట్వేర్ బాలు. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి పంచాయతీ కార్యదర్శి

## 50,వేలు లంచం తీసుకుంటూ.....

## ఏసీబీకి పట్టుబడ్డ జి. మహేశ్వరయ్య..

గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి28: ఇతను పలమనేరు నియోజకవర్గం గంగ వరంలో కూడా పనిచేశాడు,చుట్టుపక్కల ఆస్తులను బాగా పోగే సినట్లు సమాచారం. గంగవరంలో కోట్లాది రూపాయల స్థలాలు రెండంతస్తుల ఇల్లు...శాంతిపురం మండ లంలో కూడా భూములు ఉన్నట్టు తెలు స్తోంది. అన్నింటినీ కక్కించే పనిలో అవినీ తిశాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని.....
## అలవర్చుకోవాలి
### హెచ్ఎం జయ కుమార్ రెడ్డి




సదుం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవ ర్చుకోవాలని హెచ్ ఎం జయ కుమార్ రెడ్డి అన్నారు. సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించా రు. మాజీ శాస్త్రవేత్త కరీముల్లా విజ్ఞాన శాస్త్రవేత్త అభివృద్ధి తదితర అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యా ర్థులలో శాస్త్రీయ అంశాల విశ్లేషణకు చిత్ర లేఖన పోటీలు అవసరమని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత పరిశీలనకు సైన్స్ అంశాలను విశ్లేషించడం చిత్రాలను శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మం డలంలోని వివిధ పాఠశాల నుంచి 40సైన్స్ నమూనాలను ప్రదర్శించడం జరిగిందన్నా రు.విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన, సైన్స్ నమూనాల ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లయన్స్ క్లబ్ ద్వారా బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయిలు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు....
## రాయితీపై కవర్లు...



వీకోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: మండలంలోని మామిడి రైతులకు ఉద్యాన శాఖ వీకోట వారిద్వారా ఒక్కొక్క రైతుకు రెండున్నర ఎకరాల భూమి గాను పదివేల కవర్లు ఇవ్వబడనని ఒక కవరు పూర్తి ధర రెండు రూపాయల కాగా, 50% రాయితీ లో ఒక్కొక్క క వరకు ఒక్క రూపాయి వంతన చెల్లించి మామిడికాయలు, జామకాయలు సస్యరక్షణకై కవర్లు తీసుకోవచ్చని తెలిపారు., కావున కవర్లు కావలసిన మామిడి రైతులు గాని జామ తోట రైతుల గాని మీ మీ పరిధిలోని రైతు సేవ కేంద్ర సిబ్బంది దగ్గర గాని లేదా ఉద్యాన శాఖ అధికారి దగ్గర కానీ తమ వాటా 50 శాతం చెల్లించి తమ వివరాలు నమోదు చేయించి కవర్లు పొందవచ్చునని అధికారులు తెలియజేసినారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో .....
## వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పంలో సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించు కొని జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించినట్లు కళాశాల ప్రధాన ఆచార్యులు వి నారాయణమూర్తి, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిమానవుడిగా జీవిస్తు న్నప్పటి నుండి నేటి వరకు అనంతమైన విజ్ఞానాన్ని సాధించినది సైన్స్ ద్వారానే గుర్తు చేశారు. సైన్స్ రంగంలో సాధించిన విప్లవాత్మకమైన పరిశోధనలు నేటి సమా జాభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తుందని కొని ఆడారు. ఈ సందర్భంగా కుప్పం పట్టు పురుగుల అధ్యయన కేంద్ర ప్రధానఅధికారి హెచ్ హనుమంత రాయప్ప మాట్లాడుతూ పరిసరాలను కలుషితం చేయకుండా మాన వుడు తినగలిగే ఆహారాన్ని పండించుకు న్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్వ హించగలమని తెలిపారు. అలాగే కుప్పం అగ్రికల్చర్ ఆఫీసర్ ఆర్ఎస్ ఫయాజ్ మాట్లాడుతూ మానవుడు వినూత్నమైన ఆలోచనలతో ప్రకృతి సిద్ధమైనటువంటి వనరులను ప్రతిభావంతంగా తనకు తాను మలుచుకోగలిగిన ప్రతి అభ్యసనం సైన్సే నని తెలిపారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సి పల్ ఎల్ బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నిటిలోనూ అగ్రస్థానంలో నిలబడిన విశ్వవిద్యాలయాల్లో దాదాపుగా 40 శాతం మంది మన భారతీయులే శాస్త్ర పరిశోధకులుగా పనిచేస్తున్నారని, ప్రపంచ దేశాలకు సైన్స్ ను పరిచయం చేసిన ఘనత మన భారత దేశాన్ని దేనిని గుర్తు చేశారు. అకడమిక్ మీకు కోఆర్డినేటర్ డా సి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ యువతి యువకుల హృదయాలలో నిత్యం చోలించే మేదో చైతన్యమే సైన్స్ అని గుర్తు చేస్తూ సైన్స్ దినోత్సవ గొప్ప తనాన్ని వివరించారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజుల నుండి విద్యార్థిని విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు,క్విజ్ పోటీలు, డిజిటల్ పోస్టర్స్ తయారీ,సైంటిస్ట్ యాక్టి విటీ మోనో యాక్షన్స్ తదితర పోటీలు నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్లు బహు మతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ శ్రీనివా సులు, డా.గణేష్, డా సుదర్శనం,జి రామ కృష్ణారెడ్డి అధ్యాపక అధ్యాపకేతరులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: శ్రీకాళహస్తి తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు సారథ్యంలో తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద గల బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడుమ ఘనంగా నిర్వహించడం జరిగినది. భారతదేశ అత్యున్నత సభ అయినటువంటి పార్లమెంట్ నందు అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేయడం జరిగింది. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ నేడు భారతదేశంలో వెనుకబడిన వర్గాల వారు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నారు అంటే దానికి ఏకైక కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని వారు రచించిన రాజ్యాంగం వల్లే నేడు పేదల కలలు సాకారం అయిందని, అటువంటి మహోన్నతమైనటువంటి



వ్యక్తిపై చేసినటువంటి వ్యాఖ్యలు ఖండిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీ వని కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో వస్తున్నటువంటి ఆదరణను చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తధ్యమని కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేకేసి చైర్మన్ చిరంజీవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కలిందర్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శబరి, ఓబీసీ సెల్ చైర్మన్ భాస్కర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు జె సురేందర్ రెడ్డి, ఆంటోనీ,రహంతుల్లా, మునిరాజా, నవీన్, బాబు, ఫక్రుద్దీన్, జూమ్లేష, మహమ్మద్ కుమార్, అల్తాఫ్, సలీం, సహమీర్, కరీముల్లా, నరసింహులు, గుణశేఖర్, బాబు, చందు, అజిత్, నాగరాజు, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బడ్జెట్‌తో బడుగుల అభివృద్ధి


శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: శ్రీకాళహస్తి గత ప్రభుత్వం నాశనం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి,అటు రాబడి మార్గాలను సృష్టించు కుంటూ,ఆర్థిక దుబారాను అదుపు చేస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శుక్రవారం ప్రవేశ పెట్టిన నూతన బడ్జెట్ ద్వారా బడుగు వర్గాల అభివృద్ధి సాధిస్తా మని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్‌లో బిసీల సంక్షేమానికి మునుపెన్న డూ లేని విధంగా 47,456 కోట్లు కేటాయిం పు చేయడం ద్వారా బిసి వర్గాల సంక్షేమం తమ తొలి ప్రాధాన్యత అని ఎన్డీయే ప్రభు త్వం తెలియజేసిందని ఉమేష్ పేర్కొన్నా రు. అదేవిధంగా ఎస్సీల కొరకు 20,281 కోట్లు, ఎస్టీల కొరకు 8,159 కోట్లు, మైనారి టీల కొరకు 5,434 కోట్లు కేటాయింపు చేసి,బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యం అని తెలిపారు. గత ఎన్నికలలో ఎన్డీయే కూటమి హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాన్ని అమలు కోసం తల్లికి వందనం కోసం 9,407 కోట్లు,దీపం పథకం కొరకు 2,601 కోట్లు,అన్నదాత సుఖీభవ కొరకు 6,300 కోట్లు, సామాజిక భద్రతా పింఛన్లు కొరకు 27,518 కోట్ల రూపాయలు పూర్తిస్థాయి కేటాయింపులు చేస్తూ



ప్రవేశపెట్టిన సూపర్ బడ్జెట్ ఇది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వన్నియ కుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ సాంస్కృ తిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్ర శేఖర్,బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్,మణి తదితరులు పాల్గొన్నారు.

# వాణి హై స్కూల్ నందు నేషనల్ సైన్స్ డే నిర్వహణ.

వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: వీకోట మండలం,వీకోట పట్టణం లో గల వాణి హై స్కూల్ నందు శుక్ర వారం రోజు నేషనల్ సైన్స్ డే ను, డాక్టర్ సర్ సివి రామన్ గారి జ్ఞాపకార్థ మై ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... నాటి 1930 సంవత్సరములు ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారిగా సైన్స్ విభాగము నందు నోబెల్ బహుమతి రావడం అని ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ... సర్ సివి రామన్ గుర్తుగా సైన్స్ డే ను ప్రకటించడం జరిగిందని. భారతదేశంలోనే అత్యంత ఖ్యాతి తెచ్చిన డాక్టర్ సర్ సివి రామన్ సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగన్నాథ్ రావు ఎంఎస్సీ బీహెచ్డీ ఎన్ వెంకట్రామన్ సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ మరియు పి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో వందల మంది విద్యార్థులు కలిసి 150 రకాల ప్రదర్శనలను ప్రదర్శించారు. విచ్చేసిన అతిథులు పిల్లలకు సైన్స్ పై గల ఆసక్తిని కొనియాడారు. అనంతరం డాక్టర్ సర్ సివి రామన్ పుట్టినరోజు గుర్తుగా కేక్ కట్ చేసి పిల్లలకు పంచి పెట్టినారు. కార్యక్రమంలో వాని విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డి.ఆర్ బాల గురునాథ్, ప్రిన్సిపాల్ జి ఆర్ కవిత, సెక్రటరీ ఆర్ షద్రక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్నకు ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలి
## జిల్లా కలెక్టర్ కి జనసేన నాయకులు వినతి పత్రం

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: తిరుపతి జిల్లాసత్యవేదు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలొ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ చైర్మన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు జనసేన నాయకులకు కి నిన్నటి రోజున విద్యార్థులు ప్లే గ్రౌండ్ కొరకు వినతి పత్రం అందజేశారు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు నీ జనసేన నాయకులు తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి కలిసే వినతిపత్రం అందజేసి మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి దాదాపు 65 సంవత్సరాలవుతుంది ఈ స్కూల్లో విద్యార్థులు 724 మంది పిల్లలు చదువుతున్న మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్లేగ్రౌండ్ సౌకర్యం ఉంది కానీ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి ఈ జిల్లా పరిషత్ ఉన్నత






పాఠశాలకు ప్లే గ్రౌండ్ లేకపోవడం చాలా బాధాకరమని తెలియజేయడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో మండలంలో ఉన్న హై స్కూల్ నందు పర్యటించి ప్లే గ్రౌండ్ సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. వెంకటేశ్వర్లు. విజయ్ కుమార్. స్కూల్ చైర్మన్. ఉదయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రాంతాల ప్రగతి.., భవిష్యత్తుకు....
## పునాది వేసే 2025 ఏ.పి. బడ్జెట్
### సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి భరోసా కల్పించేలా ఉంది
### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: పల్లె ప్రాంతాల ప్రగతి, మూల ధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు పునాది వేసేలా 2025 ఏం.పి బడ్జెట్ ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు పేర్కొన్నారు. సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించేలా ఉంద న్నారు. అమరావతి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. అసెంబ్లీలో ప్రవే శపెట్టిన 2025 ఏపీ బడ్జెట్ పై చిత్తూరు ఎం పీ దగ్గ మళ్ళ ప్రసాదరావు స్పందించారు. ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న ప్రోత్సాహం.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో నవ్యాంధ్ర అభివృద్ధి వైపు అడుగు లేస్తోందన్నారు. తాజాగా శుక్రవారం ప్రవేశ పెట్టిన 2025 బడ్జెట్టే దీనికి నిదర్శనం అన్నారు.వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు అద్భుత అవకాశముందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు జరపడం, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయిం పులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడు తుందని..,అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటుందని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. మూల ధన వ్యయం భారీగా పెంచడం వల్ల పెట్టు బడుల ఆకర్షణకు అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ శాఖలో .....
## రవీంద్ర సేవలు ఎనలేనివి



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 28: విద్యుత్ శాఖలో 22 సంవత్సరాల పాటు పని చేస్తూ వినియోగదారులకు చేసిన సేవ లు ఎన్నలేనివని ఈ.ఈ శ్రీనివాసమూర్తి అన్నారు. కల్లూరు సబ్ స్టేషన్ ఆవరణంలో డ్యూటీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు న్న రవీంద్ర పదవి విరమణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ట్రాన్స్ కో డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్ర మాట్లాడు తూ విధి నిర్వహణలో రవీంద్ర అంకిత భావంతో పనిచేశారని అన్నారు. ముఖ్యం గా తమ శాఖలోని ఉద్యోగులు, సిబ్బందిని ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నిర్దేశించి విద్యుత్ లక్ష్యాలను సాధించడం లో రవీంద్ర దిట్టగా పేరు ప్రఖ్యాతలు సాధిం చారని అన్నారు. ఏఈ పురుషోత్తం మాట్లా డుతూ విధి నిర్వహణలో సమయ పాలన పాటించి విధులకు హాజరయ్యే వారిని అన్నారు. తమ విధులను ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా క్రమబద్ధతతో నిర్వ హించారని అన్నారు.పదవి విరమణపొంది న రవీంద్రను ఈ ఈ ,డిఈఈ,ఏ ఈ, విద్యు త్ సిబ్బంది తదితరులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో తరిగొండ రవీంద్ర కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో సైన్స్ డే సందర్భంగా....
## మానవవనరుల శాఖలో సమావేశం కార్యక్రమం

గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 28: సైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 28 న కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో మానవవనరుల శాఖలో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ గారు శాస్త్రసాంకేతిక రంగానికి చేసిన సేవలను కొనియాడారు. వికసిత భారత్ ఏ2047 మరియు స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ ఏ2047 సాధించటంలో ఎన్ ఈ పి 2020 కి ముఖ్య పాత్ర ఉందని, అందుకొరకు కాబోయే ఉపాధ్యాయులు చక్కటి కృషి చేయాలని పిలుపునిచ్చారు సర్ సి.వి.రామన్ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య యశోద, డా.మెర్సీ జ్యోతి మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ గారు శాస్త్రసాంకేతిక రంగానికి చేసిన సేవలను గుర్తుచేశారు. బి.ఎడ్ విద్యార్థులు భారత దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బి.ఎడ్ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036